శిథిలావస్థలో వంతెన

- కూలడానికి సిద్ధం!
- ఎప్పుడేం ప్రమాదం జరుగుతుందోనని వాహనదారుల ఆందోళన
- పట్టించుకోని అధికారులు


ఓ పక్కన కూలిన వంతెన


అర్లి వంతెన ఇదే

లోకేశ్వరం: మండలంలోని హవర్గ గ్రామ సమీపంలోని అర్లి వంతెన శిథిలావస్థకు చేరింది. 1981లో ఎస్సారెస్పీ నిధులతో నిర్మించిన వంతెన పాతికేళ్లు కాకుండానే కూలడానికి సిద్ధంగా ఉంది. వంతెన ప్రారంభంలోనే ఇరువైపులా ఉన్న గోడలు పగుళ్లు ఏర్పడ్డాయి. కురిసిన వర్షానికి నీరు వంతెనలో నిలుస్తోంది. రెండేళ్ల క్రితం నాన్ ప్లానింగ్ రూ.1.80 కోట్లతో అర్లి నుంచి లోకేశ్వరం వరకు తారు రోడ్డును వేశారు. ఈ వంతెన కూలినట్లయితే తాత్కాలికంగా ఏర్పాటు చేయడానికి ఎలాంటి మార్గం లేదు. ఈ వంతెన నుంచి రాకపోకలు సాగించడానికి వాహనదారులు, ప్రజలు జంకుతున్నారు. ఇది ఎప్పుడేం ప్రమాదం జరుగుతుందోనని భయాందోళనకు గురవుతున్నారు.

కూలితే తప్పని దూరభారం

మండలం నుంచి ప్రతీనిత్యం వందల సంఖ్యలో వాహనాలు అర్లి వంతెనపై రాకపోకలు సాగిస్తాయి.ఈ వంతెన ద్వారా నిర్మల్‌కు చేరుకోవడానికి 45 కి.మీ ప్రయాణించాలి. వంతెన కూలితే భైంసా మీదుగా వెళ్లాలంటే 85 కి.మీ దూరభారం అవుతుంది. వంతెన కూలకముందే అధికారులు స్పందించి మరమ్మతు చేపట్టాలని మండలవాసులు కోరుతున్నారు.

మరమ్మతు చేపట్టండి



అర్లి వంతెనపై నుంచి ప్రయాణించాలంటే భయంగా ఉంది. ప్రభుత్వం వెంటనే నిధులు మంజూరు చేసి మరమ్మతు పనులు చేయించాలి.

– గంజాల గంగాధర్, పంచగుడి

కూలితే ఇబ్బందులే



వంతెన కూలితే నిర్మల్ ప్రాంతాలకు వెళ్లాలంటే దూరభారం అవుతుంది. వెంటనే మరమ్మతు చేపట్టి పూర్తి చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలి.

– మంద శ్రీధర్, ధర్మోర

ప్రతిపాదనలు పంపాం

అర్లి వంతెన శిథిలావస్థకు చేరిన మాట వాస్తవమే. వంతెనపై భారీ లోడ్ వాహనాలు వెళ్లకుండా నిషేధించాం. వంతెన విషయమై ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపించాం. నిధులు మంజూరు కాగానే మరమ్మతు చేపడుతాం.

– రఘు, లోకేశ్వరం ఆర్‌అండ్‌బీ ఏఈ

మహిళా దినోత్సవం పోస్టర్ ఆవిష్కరణ

నిర్మల్‌టౌన్: తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం మహిళా విభాగం ఆధ్వర్యంలో నిర్వహించనున్న అంతర్జాతీయ మహిళా దినోత్సవం పోస్టర్లను కలెక్టరేట్‌లో కలెక్టర్ అభిలాష అభినవ్ మంగళవారం సాయంత్రం ఆవిష్కరించారు. హైదరాబాద్‌లో నిర్వహించే మహిళా దినోత్సవాలకు జిల్లా నుంచి అధిక సంఖ్యలో మహిళా ఉద్యోగులు, అధికారులు హాజరు కావాలని తెలిపారు. కార్యక్రమంలో తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు పీజీ.రెడ్డి, కార్యదర్శి ధాత్రిక రమేశ్, అసోసియేట్ ప్రెసిడెంట్ ప్రవీణ్‌కుమార్, మహిళా విభాగం జిల్లా బాధ్యులు గోదావరి, డాక్టరు రాణి, కరుణశ్రీ, దేవొల్ల లత, ఉపాధ్యక్షుడు శంకర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ రవి కుమార్, పబ్లిసిటీ సెక్రటరీ విష్ణువర్ధన్, ఆఫీసు సెక్రెటరీ క్రాంతికుమార్, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.


ఆవిష్కరిస్తున్న కలెక్టర్ అభిలాష అభినవ్

ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

తానూరు: నేటి నుంచి ప్రారంభమయ్యే ఇంటర్ వార్షిక పరీక్షలకు ఏర్పాట్లు పూర్తిచేసినట్లు సీఎస్ రాజేశ్వర్ తెలిపారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఫస్టియర్‌లో 83 మంది, సెకండియర్‌లో 108 మంది పరీక్షలు రాయనున్నట్లు పేర్కొన్నారు. పరీక్ష కేంద్రం వద్ద 144 సెక్షన్ అమలులో ఉందన్నారు. విద్యార్థులు పరీక్ష కేంద్రానికి సకాలంలో చేరుకోవాలన్నారు.

కుంటాల: స్థానిక ఆదర్శ పాఠశాలలో మొదటి సంవత్సరంలో 432, ద్వితీయ సంవత్సరంలో 431 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నట్లు చీఫ్ సూపరింటెండెంట్ కాను నవీన్‌కుమార్, డీవోబీ సంతోష్ తెలిపారు. 15 మంది ఇన్విజిలేటర్లను నియమించినట్లు పేర్కొన్నారు.

లోకేశ్వరం: ఇంటర్ పరీక్షలను పకడ్బందీగా నిర్వహిస్తామని చీఫ్ సూపరింటెండెంట్ గౌతమ్, డీవో బాలానంద్ తెలిపారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో హాల్‌టికెట్ నంబర్లు వేశారు. ఫస్టియర్‌లో 109 మంది, సెకండియర్‌లో 110 మంది విద్యార్థులు పరీక్ష రాయనున్నారని పేర్కొన్నారు. పరీక్ష కేంద్రం ఆవరణలో సెల్‌ఫోన్, స్మార్ట్ వాచ్‌లు అనుమతి లేదన్నారు.


లోకేశ్వరంలో హాల్‌టికెట్ నంబర్లు వేస్తున్న చీఫ్ సూపరింటెండెంట్ గౌతమ్

కుభీర్: ఇంటర్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తిచేసినట్లు చీఫ్ సూపరింటెండెంట్ విజయ్‌భాస్కర్, డిపార్ట్‌మెంటల్ అధికారి తోట శ్రీనివాస్ తెలిపారు. ఇంటర్ ఫస్టియర్‌లో 123 మంది, సెకండియర్‌లో 139 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని పేర్కొన్నారు. పరీక్ష సమయానికి ముందుగానే కేంద్రానికి చేరుకోవాలన్నారు.

క్లుప్తంగా

మెనూ ప్రకారం భోజనం అందించాలి


భోజనాన్ని పరిశీలిస్తున్న ఎంపీడీవో రాధ

లక్ష్మణచాంద: విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనాన్ని అందించాలని ఎంపీడీవో రాధ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా భోజనాన్ని ఆమె పరిశీలించారు. విద్యార్థులకు రుచికరమైన భోజనం అందించాలని సిబ్బందికి సూచించారు. బుధవారం నుంచి ప్రారంభమయ్యే ఇంటర్ పరీక్షలను విద్యార్థులు ప్రశాంతంగా రాయాలని సూచించారు.

పంచాయతీ కార్యదర్శికి చేయూత


బాధిత కుటుంబానికి విరాళం అందజేస్తున్న డీపీవో

ఖానాపూర్: మండలంలోని దేశ్యానాయక్ తండా పంచాయతీ కార్యదర్శి రాజు అనారోగ్యంతో బాధపడుతున్నాడు. జిల్లా కేంద్రంలోని ఏరియాస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. డీపీవో శ్రీనివాస్ రూ.5 వేలు, ఎంపీడీవో రూ.3 వేలు, ఎంపీవో రూ.3 వేలు, ఖానాపూర్ మండల పంచాయతీ కార్యదర్శులు రూ.50 వేలు, పెంబి మండల పంచాయతీ కార్యదర్శులు రూ.50 వేల విరాళాన్ని బాధిత కుటుంబానికి అందించారు. వైద్య ఖర్చుల నిమిత్తం అందించినట్లు తెలిపారు. కార్యదర్శులు సురేందర్, ప్రసాద్, సురేష్, రాంబాబు, రియాజ్, వెంకటేశ్ ఉన్నారు.

వర్ధంతి సభ పోస్టర్ల ఆవిష్కరణ


ఆవిష్కరిస్తున్న నాయకులు

ఖానాపూర్: ఖమ్మంలోని రామనర్సయ్య విజ్ఞాన కేంద్రంలో ఈనెల 9న రాయల సుభాష్ చంద్రబోస్ 9వ వర్ధంతి సభ నిర్వహించనున్నట్లు సీపీఐఎంఎల్ మాస్‌లైన్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి నంది రామయ్య తెలిపారు. మండలంలోని అడివిసారంగాపూర్, ఖానాపూర్, జిల్లెడుకుంట గ్రామాల్లో పార్టీ నాయకులతో కలిసి వేర్వేరుగా వర్ధంతి సభ పోస్టర్లను మంగళవారం ఆవిష్కరించారు. ఈ వర్ధంతి సభను జయప్రదం చేయాలని కోరారు. నాయకులు అంకుష్‌రావు, రాజన్న, శ్రీనివాస్, లచ్చన్న, సత్యనారాయణ, భీంరావు, చందు, మోహన్, సుందర్ తదితరులు పాల్గొన్నారు.

బ్రిడ్జి నిర్మించాలని ఆందోళన

ముథోల్: మండలంలోని బోరిగాం–కారేగాం గ్రామ మధ్యలో లెవల్ వంతెనను తొలగించి బ్రిడ్జి నిర్మించాలని గ్రామస్తులు మంగళవారం ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముథోల్ నుంచి వఠోలి వరకు కేంద్ర ప్రభుత్వ నిధులతో డబుల్‌రోడ్డు పనులు కొనసాగుతున్నాయన్నారు. పాత లోలెవెల్ వంతెనకు పూతలు వేయడం సరికాదన్నారు. ఏటా భారీ వర్షాలు కురిసినప్పుడు లో లెవల్ వంతెన పై నుంచి నీరు ప్రవహించడంతో గ్రామాలకు రాకపోకలు నిలిచిపోతున్నాయన్నారు. శాశ్వత పరిష్కారంగా బ్రిడ్జి నిర్మించాలని డిమాండ్ చేశారు. దీంతో రోడ్డు భవనాల శాఖ డీఈఈ సునీల్ వారితో మాట్లాడారు. సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామనడంతో శాంతించారు. మాజీ సర్పంచ్ ఎర్రం అమృత మురళి, నాయకులు పండరి, భోజన్న, రామ్‌సేనా, కిషన్, భగత్‌యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

నర్సరీల పరిశీలన

లోకేశ్వరం: నర్సరీలో మొక్కలకు నీరందించాలని ఎంపీడీవో వెంకటరమేశ్ అన్నారు. మండలంలోని మన్మద్, హవర్గ పంచాయతీల నర్సరీలను మంగళవారం పరిశీలించారు. నర్సరీల్లో పిచ్చిమొక్కలు లేకుండా చూడాలన్నారు. ఆయన వెంట ఏపీవో జగన్నాథ్, ఈసీ అనిల్, కార్యదర్శులు ఉన్నారు.

ఎల్ఆర్ఎస్ రాయితీ సద్వినియోగం చేసుకోవాలి

భైంసాటౌన్: లేఅవుట్ల క్రమబద్ధీకరణ కోసం ప్రభుత్వం ఎల్ఆర్ఎస్ ఫీజుపై 25 శాతం రాయితీ కల్పించిందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ బి.రాజేశ్‌కుమార్ ఓ ప్రకటనలో కోరారు. గతంలో రూ.వెయ్యి రుసుం చెల్లించి దరఖాస్తు చేసుకున్నవారు మాత్రమే అర్హులని, ఈ నెల 31వరకు గడువు ఉందని పేర్కొన్నారు.

ఈవీఎంల గోదాం పరిశీలించిన కలెక్టర్

నిర్మల్‌టౌన్: కలెక్టరేట్ సమీపంలోని ఈవీఎంల గోదాంను కలెక్టర్ అభిలాష అభినవ్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈవీఎంల గోదాం వద్ద భద్రతా సిబ్బంది నిరంతరం గస్తీ నిర్వహించాలని సూచించారు. షిఫ్ట్‌ల వారీగా భద్రతను పర్యవేక్షించాలని తెలిపారు. సీసీ కెమెరాలు నిరంతరం పనిచేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈవీఎంలు, బ్యాలెట్ యూనిట్లు, ఇతర సామగ్రికి ఎలాంటి నష్టం వాటిల్లకుండా భద్రత కల్పించాలని ఆదేశించారు. ఎన్నికల విభాగం పర్యవేక్షకులు శ్రీనివాస్, భద్రతా సిబ్బంది, ఇతర అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థుల క్షేత్రపర్యటన

భైంసారూరల్: జగిత్యాల వ్యవసాయ విశ్వవిద్యాలయం విద్యార్థులు వ్యవసాయ క్షేత్ర ప్రదర్శనకు మండలంలోని తిమ్మాపూర్‌కు మంగళవారం వచ్చారు. గ్రామ శివారులో ఈ సీజన్‌లో సాగుచేసిన వరి, జొన్న, మొక్కజొన్న, నువ్వు పంటలను విద్యార్థులు పరిశీలించారు. పంటల సాగు విస్తీర్ణం ఎలా లెక్కించాలో తెలుసుకున్నారు. అనంతరం గ్రామ శివారు నమూనా చిత్రపటాన్ని వేసి విద్యార్థులకు ముథోల్ ఏరువాక శాస్త్రవేత్త నర్సయ్య అవగాహన కల్పించారు. శాస్త్రవేత్త కార్తీక్, ఏవో గణేశ్, నాయకులు రామేశ్వర్, నిఖిల్, శ్రీనివాస్, గోపి, గ్రామస్తులు ఉన్నారు.


గ్రామ నమూన చిత్రపటాన్ని వేసి వివరిస్తున్న శాస్త్రవేత్త నర్సయ్య

లక్ష్మణచాంద: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన 6,7,8 తరగతుల విద్యార్థులు క్షేత్రస్థాయి పర్యటనకు వెళ్లారు. పీఎం శ్రీలో భాగంగా మంగళవారం నిర్మల్ సమీపంలోని హరితవనానికి తీసుకెళ్లారు. వివిధ రకాల వృక్షాల గురించి అటవీ అధికారులు వారికి వివరించారు. హెచ్‌ఎం రాజునాయక్, ఉపాధ్యాయులు హరిప్రసాద్, అశోక్, వినోద్, సురేష్ బాబు, హంసలత తదితరులు ఉన్నారు.

రుణాలు సద్వినియోగం చేసుకోవాలి

నిర్మల్‌టౌన్: రుణాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్‌గోపాల్ కోరారు. నిర్మల్‌రూరల్ మండలం ఎస్బీఐ చిట్యాల శాఖ ఆధ్వర్యంలో నాలుగు స్వయం సహాయక సంఘాల మహిళలకు రూ.60 లక్షల రుణాలు మంజూరయ్యాయి. బ్యాంకు ఆవరణలో అధికారులతో కలిసి లబ్ధిదారులకు మంగళవారం రుణ మంజూరు పత్రాలు అందజేశారు. మహిళలు చిన్న, చిన్న వ్యాపారాలు ప్రారంభించి ఆర్థికంగా ఎదగాలని సూచించారు. కార్యక్రమంలో బ్రాంచి మేనేజర్ పాండు, సిబ్బంది రామకృష్ణ, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.


చెక్కులు అందజేస్తున్న బ్యాంకు మేనేజర్

ఉద్యమ చరితకు పుస్తకరూపం అభినందనీయం

భైంసాటౌన్: తెలంగాణ ఉద్యమంలో ముథోల్ నియోజకవర్గ ఉద్యమకారుల పాత్రను పుస్తక రూపం చేయడం అభినందనీయమని మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి బి.నారాయణ్‌రావు అన్నారు. పట్టణంలోని తన క్యాంపు కార్యాలయంలో మంగళవారం పుస్తకం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పుస్తక రచనకు కృషి చేసినవారిని శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో పుస్తక సంపాదకులు జాదవ్ పుండలిక్‌రావు పాటిల్, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షుడు ముష్కం రామకృష్ణగౌడ్, తదితరులు పాల్గొన్నారు.


పుస్తకం ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే

సంక్షిప్త వార్తలు

నేడు భైంసాలో ఎస్పీ ప్రజావాణి

భైంసాటౌన్: పట్టణంలోని పాత రూరల్ పోలీస్‌స్టేషన్ ఆవరణలోగల క్యాంప్ కార్యాలయంలో ఎస్పీ జానకీషర్మిల బుధవారం అందుబాటులో ఉండనున్నారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఫిర్యాదుదారుల నుంచి అర్జీలు స్వీకరిస్తారు. భైంసా సబ్ డివిజన్ పరిధిలోని ఫిర్యాదుదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ తెలిపారు.

సమీకృత గురుకులం ఏర్పాటు చేయాలి

ముథోల్: నియోజకవర్గ కేంద్రమైన ముథోల్‌లో సమీకృత గురుకులాన్ని ఏర్పాటు చేయాలని తాజా మాజీ సర్పంచ్ వెంకటపూర్ రాజేందర్ కోరారు. ఈమేరకు హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో నోడల్ అధికారికి మంగళవారం వినతిపత్రం అందజేశారు.

హనుమాన్ విగ్రహ నిర్మాణానికి భూమిపూజ

సోన్: గంజాల్‌లో హనుమాన్ విగ్రహ నిర్మాణానికి వీడీసీ ఆధ్వర్యంలో మంగళవారం భూమిపూజ చేశారు. నాయకులు మోయినొద్దీన్, మల్లయ్య, ముత్తన్న, భాస్కర్ పాల్గొన్నారు.

ఇష్టపడి చదివితే ఉత్తమ ఫలితాలు

భైంసారూరల్: విద్యార్థులు ఇష్టపడి చదివితే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని మోహన్‌రావుపటేల్ ప్రజా ట్రస్ట్ చైర్మన్ బోస్లే మోహన్‌రావుపటేల్ అన్నారు. మండలంలోని దేగాం జెడ్పీ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థులకు మంగళవారం పరీక్ష ప్యాడ్లు అందజేశారు. ఉపాధ్యాయులు, ట్రస్ట్ టీం సభ్యులు, తదితరులు ఉన్నారు.

కుర్చీల వితరణ

భైంసాటౌన్: పట్టణంలోని బ్రాహ్మణగల్లీలో గల అంగన్‌వాడీ కేంద్రానికి కుర్చీలు విరాళంగా అందజేశారు. కాలనీకి చెందిన జయేశ్ జోషి, శృతి దంపతుల కుమారుడు అదే అంగన్‌వాడీలో చదువుతున్నాడు. దీంతో తమవంతుగా కేంద్రానికి రూ.5వేల విలువైన కుర్చీలను అందించినట్లు వారు పేర్కొన్నారు. అంగన్‌వాడీ టీచర్ ఉజ్వల పాల్గొన్నారు.

సన్మానం

లోకేశ్వరం: తహసీల్దార్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేసి ఆర్‌ఐగా పదోన్నతిపై వెళ్తున్న నరేశ్‌ను తహసీల్దార్ మోతీరాం మంగళవారం సన్మానించారు. డిప్యూటీ తహసీల్దార్ రవీందర్, ఆర్ఐ లలిత, సిబ్బంది ఉన్నారు.

టీచర్ ఎమ్మెల్సీ గెలుపుపై సంబురాలు


ఖానాపూర్: సంబురాల్లో పాల్గొన్న నాయకులు


నర్సాపూర్(జి)లో నాయకులు


సోన్: మిఠాయిలు తినిపించుకుంటున్న నాయకులు

భైంసాటౌన్/ఖానాపూర్/కడెం/బాసర/సోన్/నర్సాపూర్(జి)/సారంగాపూర్: ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి మల్క కొమురయ్య గెలుపొందడం పట్ల జిల్లాలో బీజేపీ శ్రేణులు మంగళవారం సంబురాలు జరుపుకున్నారు. భైంసా ఏరియాస్పత్రి ఎదుట అంబేద్కర్ విగ్రహం వద్ద టపాసులు కాల్చి, మిఠాయిలు పంచుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధాని మోదీ నేతృత్వంలోని బీజేపీతోనే దేశ సమగ్ర అభివృద్ధి సాధ్యమన్నారు. పార్టీ పట్టణ అధ్యక్షుడు మల్లేశ్వర్, నాయకులు పోశెట్టి, గౌతం పింగ్లే, శ్రీనివాస్, అనిల్, తదితరులు పాల్గొన్నారు.


భైంసాటౌన్: సంబురాల్లో బీజేపీ నాయకులు

- ఖానాపూర్‌లోని తెలంగాణ చౌక్‌లో సంబురాలు జరుపుకున్నారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు రితేష్ రాథోడ్ ఆధ్వర్యంలో స్వీట్లు పంపిణీ చేశారు. అంకం మహేందర్, ఆకుల శ్రీనివాస్, పుప్పాల ఉపేందర్, కీర్తి మనోజ్, సత్యవతి, బుచ్చన్నయాదవ్, రవీందర్‌రెడ్డి, అనిల్‌రావు, స్వామి, గోపాల్‌రెడ్డి, గిరి, భూమన్న, శ్రీనివాస్, రమేశ్, సురేశ్, శ్రావణ్ పాల్గొన్నారు.
- కడెం మండల కేంద్రంలో బీజేపీ నేతలు టపాసులు కాల్చి, స్వీట్లు పంచి పెట్టారు. పార్టీ మండల అధ్యక్షుడు కాశవేణి శ్రీనివాస్, నాయకులు గంగాధర్, మోహన్‌నాయక్, సత్తెన్న, కృష్ణ, నగేశ్, సాయికుమార్, ప్రవీణ్, తిరుమల్, శ్రీరాం, రమేశ్, నల్లగొండ, ప్రసాద్ ఉన్నారు.
- బాసర మండల కేంద్రంలోని బీజేపీ విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. బస్టాండ్ వద్ద నాయకులు స్వీట్లు పంపిణీ చేశారు.
- సోన్‌లో జరిగిన సంబురాల్లో బీజేపీ మండల అధ్యక్షుడు మార గంగారెడ్డి, నాయకులు హరీశ్‌రెడ్డి, సాగర్, నరేశ్, అశోక్, శ్రీనివాస్, మనోహర్, రాజేశ్వర్, గణేశ్, రాజశేఖర్‌రెడ్డి, పోశెట్టి, ప్రవీణ్, సాయిరెడ్డి, సాయన్న తదితరులు పాల్గొన్నారు.
- నర్సాపూర్(జి)లో జరిగిన సంబురాల్లో మండల అధ్యక్షుడు నరేందర్, నాయకులు రాజేందర్, నవీన్, దత్తురాం, లక్ష్మణ్, సుధాకర్, రాజు, రాము, సుదర్శన్‌రెడ్డి గంగాధర్, రవీందర్, రాకేశ్ తదితరులు పాల్గొన్నారు.
- సారంగాపూర్ మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌక్ వద్ద బీజేపీ సంబరాలు జరుపుకున్నారు. పార్టీ మండల అధ్యక్షుడు నరేశ్, నాయకులు చంద్రప్రకాశ్‌గౌడ్, భూమారెడ్డి, పోతన్న, నర్సయ్య, తిరుమలాచారి, శేఖర్, గంగాధర్, మహేందర్, శేఖర్‌గౌడ్, భీమలింగం పాల్గొన్నారు.


బాసర బస్టాండ్ వద్ద..


కడెంలో


సారంగాపూర్‌లో..

ఉపాధ్యాయులకు ధన్యవాదాలు

- బీజేపీ జిల్లా అధ్యక్షుడు రితేష్ రాథోడ్

నిర్మల్‌టౌన్: కరీంనగర్, ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్ టీచర్స్ ఎమ్మెల్సీగా బీజేపీ అభ్యర్థి మల్క కొమరయ్యను గెలిపించిన ఉపాధ్యాయులకు బీజేపీ జిల్లా అధ్యక్షుడు రితేష్ రాథోడ్ కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మంగళవారం మాట్లాడారు. మేధావివర్గం అయిన ఉపాధ్యాయులు తెలంగాణ దశదిశను మార్చే తీర్పు ఇచ్చారన్నారు. నరేంద్ర మోదీ పాలన తెలంగాణలో కూడా రావాలని ఆకాంక్షిస్తూ.. ఉపాధ్యాయులు బీజేపీ పక్షాన నిలవడం సంతోషంగా ఉందన్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. అంతకుముందు పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి టపాసులు కాల్చారు. మిఠాయిలు పంచారు. కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు అయ్యన్నగారి భూమయ్య, రావుల రాంనాథ్, అంజికుమార్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు ఆకుల కార్తీక్, సుంకరి సాయి, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు అర్జున్, జిల్లా కౌన్సిల్ మెంబర్లు అల్లం భాస్కర్, శ్రీరామోజీ నరేశ్, నాయకులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న రితేష్ రాథోడ్

అంగన్‌వాడీ టీచర్ల అరెస్ట్

లక్ష్మణచాంద: మండలంలోని పలువురు అంగన్‌వాడీ టీచర్లను పోలీసులు అరెస్టు చేశారు. మంగళవారం హైదరాబాద్‌లోని ప్రజాదర్బార్‌కు వెళ్లడానికి సిద్ధమైన గ్రామాల అంగన్‌వాడీ టీచర్లను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బాపట్ల లలిత మాట్లాడుతూ గతంలో ప్రభుత్వం మినీ అంగన్‌వాడీ టీచర్లను మెయిన్ అంగన్‌వాడీ టీచర్లుగా గుర్తించినప్పటికీ వారికి ఎనిమిది నెలలుగా వేతనాలు రావడం లేదన్నారు. వేతనాలు సకాలంలో విడుదల చేయాలని కోరడానికి ప్రజాదర్బార్‌కు వెళ్తున్న టీచర్లను అరెస్టు చేయడం సరికాదని పేర్కొన్నారు.

ఆకట్టుకున్న సైన్స్ ప్రదర్శనలు

ఖానాపూర్: పట్టణంలోని అంగడిబజార్‌లో గల ఏసీఈ ఇంగ్లిష్ మీడియం హైస్కూల్‌లో మంగళవారం సైన్స్‌ఫేర్ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. డే అండ్ నైట్ సోలార్ సిస్టమ్‌తోపాటు అగ్రికల్చర్ ఓల్డ్, న్యూ ఫార్మేషన్స్, వాటర్ సైకిల్, ఎలక్ట్రీసిటి సర్క్యులేషన్ వంటి 35 రకాల ప్రదర్శనలు చేపట్టారు. ప్రిన్సిపాల్ శ్రీకాంత్ కిశోర్, కరస్పాండెంట్ కుత్‌బొద్దీన్ ఉన్నారు.


సైన్స్‌ఫేర్‌లో చిన్నారుల ప్రదర్శనలు